క్లుప్తంగా

నేడు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

మద్దిపూడి: పాదిలి ప్రాంతీయ పశువైద్యశాల పరిధిలోని మద్దిపూడి, కొనకనమిట్ల, పాదిలి మండలాల్లోని గ్రామాల్లో సోమవారం నుంచి గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయనున్నట్లు పాదిలి సహాయక సంచాలకుడు పి.వేణు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పశుపోషకులు ఈ ఉచిత టీకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 49 వేల డోస్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు.

జగనన్న కాలనీల్లో సమస్యల పరిష్కారంపై దృష్టి



జగనన్న కాలనీలో పర్యటిస్తున్న చైర్మన్ అబ్దుల్‌గఫార్

కనిగిరిరూరల్: జగనన్న కాలనీల్లో సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక గార్లపేట రోడ్డులోని జగనన్న కాలనీలో ఆదివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు లైట్లు, విద్యుత్ స్తంభాలు, డ్రైనేజీ కాలువలు, అంతర్గత రోడ్లు, పారిశుద్ధ్యం, చిల్లచెట్ల సమస్యలను చైర్మన్‌కు వివరించారు. అనంతరం చైర్మన్ గఫార్ మాట్లాడుతూ స్మశాన వాటిక సమస్యను తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. మౌలిక వసతులు కల్పనపై తక్షణ చర్యలు తీసుకుంటానని చెప్పారు.

జంట గ్రామాల్లో కోతుల బెడద



సింగరాయకొండ: మండలంలోని జంట గ్రామాలైన సింగరాయకొండ, మూలగుంటపాడు గ్రామాల్లో కోతుల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కాలంలో కోతుల బెడద తీవ్రంగా ఉందన్నారు. కోతుల మంద వచ్చిందంటే సుమారు 30 నుంచి 50 కోతుల వరకు వస్తున్నాయని, దీంతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. ఇళ్లలోకి, దుకాణాల్లోకి దూరి సరుకులు, సామాన్లు ఎత్తుకెళుతున్నాయంటున్నారు. గురుకుల పాఠశాలలో కూడా కోతుల బెడద తీవ్రంగా ఉందని సుమారు 100 వరకు కోతులు ఉన్నాయని విద్యార్థినులు, తల్లిదండ్రులు వాపోతున్నారు. కోతులు క్లాస్‌రూమ్‌లలో, డార్మెంటరీలోకి వచ్చి మరీ వాటర్ బాటిల్స్ తీసుకుని వెళుతున్నాయని, బ్యాగులు చింపేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కోతుల బెడద తీర్చాలని జంట గ్రామాల ప్రజలు గ్రామ పంచాయతీ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎక్కడి చెత్త అక్కడే..



రోడ్డు పక్కన చెత్త కుప్పలు

టంగుటూరు:

మండల కేంద్రమైన టంగుటూరు అంబేద్కర్ కాలనీలో చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో ఎక్కడ వేసిన చెత్త అక్కడ నిల్వ ఉంటుంది. ఇటీవల కురిసిన వర్షాలకు చెత్త నుంచి దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు వాపోతున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే ఈ సమయంలో చెత్త కుప్పలను వదిలేయడంపై స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నారు. డ్రైనేజీలో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుండటంతో రోగాలు ప్రబలే అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికైనా అధికారులు చెత్తను తొలగించి డ్రైనేజీని శుభ్రం చేయాలని కోరుతున్నారు.

కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు అనారోగ్యం..!

ఆ హెల్త్ సెంటర్‌లో సేవలు ఎలా ఉన్నాయో పక్కన పెడితే.. కనీసం రోగులకు ఓపీ రాసేందుకు పేపర్లు కూడా లేవు. ఆస్పత్రికి వచ్చే రోగులు పుస్తకం తెచ్చుకుంటేనే ఓపీ రాస్తారు. ఇంత ఘనత వహించిన ఈ హెల్త్ సెంటర్ ఎక్కడో లేదు. మంత్రి డోలా స్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న కొండపి నియోజకవర్గ కేంద్రంలోనిదే.

- కొండపి సీహెచ్‌సీలో ఓపీ పేపర్ కూడా కరువాయే
- ఓపీ రాయాలంటే బయట నుంచి పుస్తకం తెచ్చుకోవాలి
- రోగులకు సేవలు వదిలి..ప్రైవేట్ ప్రొడక్ట్‌ల అమ్మకాల్లో వైద్య సిబ్బంది
- రాత్రిళ్లు రోగులు వస్తేనే వస్తున్న వైద్యులు
- అరకొరగా మరుగుదొడ్లతో రోగుల అవస్థలు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు



ఉక్కపోతతో చెట్ల కింద కూర్చున్న రోగులు, బంధువులు

కొండపి: నియోజకవర్గ కేంద్రమైన కొండపి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. సరైన బాత్‌రూంలు లేక, సరిపడా ఫ్యాన్లు లేక ఉక్కపోతతో, లైటింగ్ సమస్యలతో రోగులు పడే ఇక్కట్లు చెప్పేవీ కావు. ప్రభుత్వ మేమో వైద్యశాలలో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని ఆర్భాటంగా చెబుతున్నా కొండపి కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఓపీలు రాసేందుకు కనీసం పేర్లు కూడా లేని దుస్థితి నెలకొందని రోగులు మండిపడుతున్నారు.

ఓపీ పేపర్ కే దిక్కు లేదు


ఈ హెల్త్ సెంటర్ వచ్చే రోగులు ఓపీ రాయించుకోవాలంటే బయట నుంచి పుస్తకం కొనుగోలు చేసి తీసుకువస్తేనే ఓపీ రాస్తారు. అదేంటని ప్రశ్నిస్తే ఓపీ పేర్లు లేవని, పుస్తకం తెచ్చుకోండని దబాయిస్తారు. ఇటీవల నగదు లేకుండా వచ్చిన వృద్ధులు పుస్తకం లేదన్న సాకుతో ఓపీ రాయలేదు. దీంతో వారు నిరాశతో వెనుదిరిగారు.

అరకొర వసతులతో అవస్థలు..

అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరే రోగులకు కనీస వసతులు కరువయ్యాయి. 30 పడకల వైద్యశాలలో కేవలం రెండ్ బాత్‌రూంలు మాత్రమే ఉన్నాయి. ఉండేందుకు బాత్‌రూంలు ఉన్నా వాడుకలో లేవని, రెండింటిని మాత్రమే వాడుకోవాలని వైద్యశాల సిబ్బంది చెబుతున్నారని రోగులు తెలిపారు. కిటికీలకు ఉన్న దోమల మెష్‌లు చిరిగిపోవడంతో రాత్రిళ్లు దోమల బెడదతో నిద్ర పట్టడం లేదని రోగులు వాపోతున్నారు. రోగులు ఉండే గదిలో సరైన వెలుతురు లేదు. ఫ్యాన్లు ఉన్నా ఎండవేడిమి, ఉక్కపోతతో తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. రాత్రిళ్లు ఆస్పత్రి గదిలో ఉండలేక రోగులు, వారి సహాయకులు ఆస్పత్రి ఆవరణలో చెట్ల కింద నిద్రిస్తున్నారు. ఓపీ రాసే గది దగ్గర శ్లాబు పెచ్చులూడి పడుతుండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని రోగులు ఆందోళన చెందుతున్నారు.

ప్రైవేట్ ప్రొడక్టట్‌పై సిబ్బంది ప్రచారం..

వైద్యశాలలోని కొంతమంది సిబ్బంది రోగులకు ప్రైవేట్ ప్రొడక్ట్స్ వాడకంపై అవగాహన కల్పిస్తున్నారు. మీరు ఈ ప్రొడక్ట్స్ వాడితే మీకు అనారోగ్యం దరి చేరదని ఆరోగ్యంగా ఉంటారని, వాటిని అంటగట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వం మందులు కన్నా ఈ ప్రొడక్ట్స్ వాడడం వల్ల ఉపయోగాలు ఉన్నాయని, మీరు ఆదాయం పొందవచ్చని మభ్యపెడుతున్నారు. వైద్యశాలలో పనిచేసే సిబ్బంది ఒకరు కొండపిలో ప్రైవేట్ క్లినిక్ నిర్వహిస్తూ ఇక్కడకు వచ్చే రోగులను తన వైద్యశాలకు రావాలని సూచిస్తున్నాడు.



ఓపీ కౌంటర్ వద్ద పెచ్చులూడిన స్లాబ్



రోగుల గదిలో చినిగిపోయిన కిటికీ మెష్

సిబ్బంది, వైద్యుల నిర్లక్ష్యం..

ఈ హెల్త్ సెంటర్‌లో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రాత్రిళ్లు ఎవరైనా వస్తే వైద్యం చేయకుండా ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలకు రిఫర్ చేస్తున్నారని రోగులు బంధువులు ఆరోపిస్తున్నారు. నైట్ డ్యూటీ డాక్టర్లు కొంత మంది ఆస్పత్రిలో ఉండకుండా రోగులు వస్తేనే ఆస్పత్రికి వస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. సిబ్బంది కూడా రాత్రి 11 గంటలు దాటినా గదుల్లోకి వెళ్లి నిద్రపోతున్నారు. రాత్రి 10 గంటలకే వైద్యశాల మెయిన్ గేటుకు తాళం వేస్తున్నారని, అత్యవసర కేసులు వస్తే గేటు తీసే వరకు ఎదురుచూడాల్సి వస్తోందని రోగులు వాపోతున్నారు.

పట్టించుకోని మంత్రి

వైద్యశాలలో అన్ని రకాల రోగాలకు సంబంధించిన డాక్టర్లు అందుబాటులో ఉన్నారని అన్ని వైద్య సేవలు కొండపి ప్రభుత్వ వైద్య శాలలో అందుబాటులో ఉన్నాయని మంత్రి స్వామి ఆర్భాటంగా చెప్తున్నారు. కేవలం అవి ప్రకటన మాత్రమే పరిమితం అవుతున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.ప్రభుత్వ వైద్యశాలలో ఇంత జరుగుతున్న మంత్రి స్వామి ఇంతవరకు పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. నియోజకవర్గ కేంద్రమైన కొండపిలో గతంలో ఇదే వైద్యశాలలో వైద్యుడిగా పని చేసిన మంత్రి స్వామి వైద్యశాలపై దష్టి సారించి రోగులు పడుతున్న ఇబ్బందులను, పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు చర్చించుకుంటున్నారు.సిబ్బంది వ్యవహరిస్తున్న తీరును పరిశీలించి వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ఓపీ కోసం పుస్తకాలతో నిలబడిన రోగులు



రాత్రి 10 గంటలకే మూసివేసిన వైద్యశాల గేటు

ఐక్య ఉద్యమాలకు సిద్ధం కండి



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

కనిగిరిరూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని సీఐటీయూ జిల్లా కార్యదర్శులు జి.శ్రీనివాసులు, పీసీ కేశవరావు అన్నారు. స్థానిక సుందరయ్య భవన్‌లో ఆదివారం సీఐటీయూ పదో మండల మహాసభలు ఎస్ పద్మ, వి.దేవదానం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్‌లను తీసుకుని రావడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. కార్మికులంతా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. తొలుత సీఐటీయూ జెండాను ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకుడు మాల్యాద్రి ఆవిష్కరించారు. యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు మీగడ వెంకటేశ్వరరెడ్డి, ఐద్వానాయకులు షమీలా, ప్రసన్న పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా పి.నరేంద్ర, కో కన్వీనర్‌గా సీహెచ్ ప్రసాద్, సభ్యులను ఎన్నుకున్నారు.

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

హనుమంతునిపాడు: ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై ఎం మాధవరావు అన్నారు. మండల పరిధిలోని కంభం–కనిగిరి రహదారిలో ఆదివారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు విధిగా ధ్రువీకరణ పత్రాలను వారి వద్ద ఉంచుకోవాలన్నారు. మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.



వేములపాడు రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై

పాజిటివ్ దృక్పథంతో ముందుకు సాగాలి

పామూరు: విద్యార్థులు పాజిటివ్ దృక్పథంతో ముందుకు సాగితే విజయాలు దరిచేరతాయని ప్రముఖ సైకాలజిస్ట్, మోటివేషనర్ వాసిరెడ్డి అమర్నాథ్ అన్నారు. స్థానిక పువ్వాడి ఫంక్షన్ హాలులో ఆదివారం ఆల్ఫా ఒలింపియాడ్ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో బాలమిత్ర కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్‌ఫోన్ల వల్ల విద్యార్థులు చదువులో వెనకబడిపోవడం, శారీరక, మానసిక రుగ్మతలు, ప్రత్యేకంగా నేరప్రవృత్తి పెరిగిపోతుందన్నారు.

జంక్‌ఫుడ్ వల్ల చిన్నపిల్లలు, పెద్ద వారిలో కలిగే అనారోగ్య సమస్యలను వివరించారు. విద్యార్థులు సాధ్యమైనంత వరకు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని సూచించారు. బిజ్జం శ్రీనివాసరెడ్డి, నరాల వెంకటరెడ్డి, హెచ్ఎం సీహెచ్.జయరామిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న మోటివేషనర్ అమర్నాథ్

భక్తిశ్రద్ధలతో పోలేరమ్మకు పూజలు



హనుమంతునిపాడు: మండల పరిధిలోని ముప్పళ్లపాడు గ్రామంలో ఆదివారం గ్రామ దేవత పోలేరమ్మ తల్లికి భక్తిశ్రద్ధతో పూజలు చేశారు. ఈ సందర్భంగా పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పొంగళ్లు పొంగించి పోలేరమ్మ తల్లి అరుగు చుట్టూ ప్రదక్షణలు చేసి నైవేద్యం సమర్పించారు. వర్షాలు బాగా కురవాలని, పాడిపంటలతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. పెద్దలు దమ్ము కొండయ్య, దమ్ము బాలచెన్నయ్య, వెంకట చెన్నయ్య, రామనాయుడు, బాల బాదుర్ల, చిన్న బాదుర్ల,బాల చంద్ర, బాల వెంకటేశ్వర్లు మహిళలు పాల్గొన్నారు.

చీకటి చట్టాలపై పోరాటాలు చేయాలి

కందుకూరు: కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెస్తున్న చీకటి చట్టాలకు వ్యతిరేకంగా ప్రతి కార్మికుడు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎంఐ రెడ్డి, ఉప ప్రధానకార్యదర్శి కట్టా సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక డిపోలో ఉండే సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం అనంతరం 14 మందితో నూతన కమిటీని ఎంపిక చేశారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ కందుకూరు డిపో అధ్యక్షునిగా డి.మాలకొండయ్య, కార్యదర్శిగా డి.రమణయ్య, కోశాధికారిగా ఎస్‌కే రబ్బాని, ఉపాధ్యక్షులుగా జి.సురేష్, ఎస్‌కే సుల్తాన్‌బాష, సహాయకార్యదర్శులుగా కె.నీరజ, ఎస్ మహేంద్ర, గౌరవాధ్యక్షునిగా ఏఎస్ రావు, ప్రచార కార్యదర్శిగా కేఎస్ రావు, కమిటీ సభ్యులుగా వి.వెంకటేశ్వర్లు, వై వెంగళరావు, ఎస్‌కే బాబు, ఐవీఎల్ దేవి, టీవీ సుజాతలను ఎంపిక చేశారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు ఏ క్రిష్ణయ్య, ఎస్‌కే ఖాజావలి, డి.మల్లికార్జునరావు, కె.నాగేంద్రరరావు, సీహెచ్ వెంకటేశ్వర్లు, జి.శీనయ్య, దేవరపల్లి రమణయ్య, సీఐటీయూ సహాయ కార్యదర్శి ఎస్‌ఏ గౌస్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌డబ్ల్యూఎఫ్ నూతన కార్యవర్గం

వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల నియామకం

వెలిగండ్ల(కనిగిరిరూరల్): వైఎస్సార్ సీపీ వెలిగండ్ల మండల అనుబంధ విభాగాలను పలువురు నాయకులను నియమించారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది.

– అంగన్‌వాడీ విభాగం అధ్యక్షురాలిగా కుమ్మరికుంట ప్రభావతి, ఉపాధ్యక్షులుగా చలకచర్ల శాంతి, గొబ్బూరి భూ లక్ష్మీ, జనరల్ సెక్రటరీలుగా ఉడుముల రమణమ్మ, శెట్టిలక్ష్మీ, జుటికే మౌనిక, కార్యదర్శులుగా భానూరి మంగమ్మ, చాగాని సుజాత, మద్రి జ్యోతి, ఈర్ల ప్రమీల, మార్తాల సుబ్బమ్మ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎస్‌కే కాశమ్మ, అయ్యన్న కోట సుజాత, గోనా నాగమణి, తగరం భాగ్యమ్మ, గోనా సౌజన్య, జొన్నలగడ్డ మరియమ్మ, కువరపు మనోహరమ్మలను నియమించారు.

బీసీ విభాగం అధ్యక్షునిగా ఎలికా రమణయ్య, ఉపాధ్యక్షులుగా నన్నెసాని నారాయణ, ఎడ్లా సుబ్బారావు, జనరల్ సెక్రటరీలుగా ఈర్ల చిన కోటయ్య, మాచర్ల గురవయ్య, మద్రి పోలురాజు, కార్యదర్శులుగా కాకర్ల వెంకటేశ్వర్లు, ఈగిటి శ్రీనివాసులు, ఓనూరి శివహరి, మోడి బోయిన గురవయ్య, బబ్బూరి గురవయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఈర్ల రవి, దాదిబోయిన మురళీ, ఎస్‌కే నాయబ్ రసూల్, మేడబోయిన సుబ్బయ్య, మేడబోయిన తిరుపతయ్య, దగ్గుబాటి గురవయ్య, మేడబోయిన నారాయణలను నియమించారు.

మహిళా విభాగం అధ్యక్షురాలిగా ముత్తిరెడ్డి జగదీశ్వరి, ఉపాధ్యక్షులుగా కళ్ల గురుదేవి, ఎనుబరి రమ్య, జనరల్ సెక్రటరీలుగా ఎస్‌కే ఖాదర్‌బీ, ఎస్‌కే ఆయిషా, దగ్గుపర్తి కాశమ్మ, కార్యదర్శులుగా కళ్ల రమాదేవి, వడ్లా ధనలక్ష్మి, కళ్ల బోయిన మహాలక్ష్మి, యక్కంటి సుజాత, అట్లూరి బేబి సుకన్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జొన్నలగడ్డ కుమారి, కాలేం తిరుపతమ్మ, మాదాసు రమణమ్మ, పాదిలి నరేంద్ర, నాగం నాగేంద్ర, చల్లగాలి నిర్మల, తొకల సుబ్బలక్ష్మీలను నియమించారు.

ఎస్సీ విభాగం అధ్యక్షునిగా గోనా జేమ్స్, ఉపాధ్యక్షులుగా సంగటి బాబు, దమ్ము రాంబాబు, జనరల్ సెక్రటరీలుగా శెట్టి నాయుడు, జుటికే దేవసాయం, శెట్టి రామలింగయ్య, కార్యదర్శులుగా జుటికే మేరి కుమార్, దమ్మురాములు, గూడూరి ప్రతాప్, కుమ్మరికుంట ఇమ్మానియేలు, ఎర్రచి నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మన్నేపల్లి ఏసోబు, జాంద్రపల్లి జాన్సన్, పానూరి అఖిల్, ఎరసి వెంకటేశ్వర్లు, కొండెపోగు పిచ్చయ్య, గొట్టిముక్కల బాబు, కుమ్మరికుంట సురేష్‌లను నియమించారు.

విద్యార్థి విభాగం అధ్యక్షునిగా అన్నవరపు నాగేంద్రారెడ్డి, ఉపాధ్యక్షులుగా కాకర్ల సురేష్‌బాబు, సోము బాల చౌడరెడ్డి, జనరల్ సెక్రటరీలుగా రాయళ్ల అంజయ్య, గంగవరపు జయపాల్, నల్లూరి రాహూల్, కార్యదర్శులుగా పల్లెపోగు కొండయ్య, కాకర్ల వినయ్, కుమ్మరికుంట నెహేమియా, ముక్కు వెంకటరెడ్డి, కత్తి మోషే, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ముక్కు శ్రీకాంత్ రెడ్డి, మాదాసు నాగలింగం, రాయళ్ల శ్రీను, ఎల్లేటి ఐతం రాజు, పెరుగు తిరుపాలు, సోడా నాగార్జునాచారి, లింగం వెంకటేశ్వరరెడ్డిలను నియమించారు.

వైఎస్సార్ టీయూసీ విభాగం అధ్యక్షునిగా అనమలగూర్తి డేవిడ్, ఉపాధ్యక్షులుగా బొప్పరాజు హరికృష్ణా, నంబుల వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీలుగా లింగాల రవి, సానికొమ్ము నారాయణరెడ్డి, దేవరపల్లి సుబ్బారావు, కార్యదర్శులుగా కుమ్మరికుంట ఇసాకు, ఈర్ల శంకరనారాయణ, దేవరపల్లి సుబ్రహ్మణ్యం, ముక్కు రామాంజనేయులు, మద్రి శివ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మేకలకిషోర్, కొనతం వెంకటేశ్వర్లు, మల్లెల ఆమోషు, కుమ్మరికుంట హస్కేలు, కోటం లక్ష్మీ నారాయణరెడ్డి, సందరపాతి ఎలనా, కుర్రా పెద్ద గురవయ్యలను నియమించారు.

యూటీఎఫ్ రణభేరి యాత్రను జయప్రదం చేయండి



రణభేరి యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

కందుకూరు రూరల్: విద్యారంగ సమస్యలు, ఆర్థిక బకాయిల సాధనకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన రణభేరి యాత్ర ఈ నెల 18న కందుకూరు చేరుకుంటుందని యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు కిలారి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి పొన్నగంటి వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రణభేరి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షలను తెలుసుకొని దానికి అనుగుణంగా ప్రభుత్వం పనిచేయాలని సూచించారు. ప్రాంతీయ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు దామా కొండప నాయుడు, చిత్తారు వెంకటేశ్వర్లు, మన్నం మధవరావు, మక్కెన రమేష్‌బాబు, గొట్టిపాటి మాధవరావు, సీనియర్‌నాయకులు ముప్పరాజు కోటేశ్వరరావు, గొర్రెపాటి మధుసూధన్ రావు, పాండూరు మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

వలేటివారిపాలెం: మండలంలోని అన్ని గ్రామాల్లో పశువులకు జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు వలేటివారిపాలెం పశువైద్యాధికారి డాక్టర్ చెన్నకేశవులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 15వ తేదీ నుంచి వచ్చే నెల 15వ తేదీ వరకు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రతి రోజు ఒక గ్రామం చొప్పున మండలంలోని గ్రామాల్లో నిర్వహిస్తామని పేర్కొన్నారు. పోకూరు పశువైద్య కేంద్రం పశు వైద్యులు డాక్టర్ సుధాకర్ అధ్వర్యంలో ఒక టీం, వలేటివారిపాలెం లైవ్ స్టాక్ అసిస్టెంట్ అధ్వర్యంలో రెండవ టీమ్ ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కందుకూరు రూరల్: జాతీయ గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని ఈ నెల 15 నుంచి వచ్చే నెల 13వ తేదీ వరకు చేపట్టనున్నట్లు మాచవరం, కోవూరు పశువైద్యులు ఎస్.సుధాకర్, వై.శ్రీకాంత్ ఆదివారం తెలిపారు. 15వ తేదీన మాచవరం, కోవూరు, 17న పందలపాడు, 19న మోపాడు, జిల్లెళ్లమూడి, 22న శ్రీరంగరాజపురం, కొండికందుకూరు, 24న పాలూరు, 25న దొండపాడు, నరిశెట్టివారిపాలెం, 26న కమ్మవారిపాలెం, 29న ఓగూరు, పలుకూరు, అక్టోబర్ 3న మహదేవపురం, విక్కిరాలపేట, 6న కంచరగుంట, బలిజపాలెం, 9న అనంతసాగరం, కమ్మవారిపాలెం, 13న జి.మేకపాడు గ్రామంలో గాలికుంటు నివారణ టీకాలు చేయనున్నట్లు తెలిపారు.

భూములు కోల్పోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

సీఎస్‌పురం(పామూరు): గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు వెంటనే పరిహారం ఇవ్వాలని రైతుసంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు అన్నారు. స్థానిక నారాయణస్వామి కాంప్లెక్స్‌లో ఆదివారం సాయంత్రం ఏపీ రైతుసంఘం 3వ మండల మహాసభ అంకేపల్లి వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు పిల్లి తిప్పారెడ్డి మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తిచేయడంలో పాలకులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఊసా వెంకటేశ్వర్లు, ఎం.రత్నారెడ్డి, నారా భాస్కర్‌రెడ్డి, జి.నారాయణ, పి.లక్ష్మయ్య, యారవ వెంకటసుబ్బయ్య, అజీజ్‌బాషా, రైతులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ పాలూరి రమణారెడ్డి మృతి



కనిగిరిరూరల్: మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ పాలూరి రమణారెడ్డి(75) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్సపొందుతూ విజయవాడలో ఉంటున్నారు. ఆయన మృతికి పలువురు వామపక్ష నాయకులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు సంతాపం తెలిపారు.